జగ్గయ్య సమర్పించు... జాగృతి చిత్ర....
పదండి ముందుకు
దర్శకత్వం.. వి.మధుసూదనరావు
నిర్మాత టి.కృష్ణమూర్తి B.A, B.L.,
వాహినీ రిలీజ్

నటీనటులు

జగ్గయ్య	—	జమున
జి. వరలక్ష్మి	—	గుమ్మడి
రమణారెడ్డి	—	హేమలత
కె. వి. యస్. శర్మ	—	కృష్ణ
కాంతారావు	—	బాలనటుడు సురేష్

అతిథి నటులు

యస్. వి. రంగారావు - చిత్తూరి నాగయ్య

సి. యస్. ఆర్. ఆంజనేయులు - బాలకృష్ణ

పే కేటి - డా॥ శివరామకృష్ణయ్య

కమలకుమారి అండ్ రాజసులోచన

ఇంకా

ర్యాకోటి	-	మహంకాళి వెంకయ్య
జగ్గారావు	-	శ్రీకాంత్
కృష్ణమూర్తి	-	పంచాక్షరి
బెనర్జీ	-	నాగేశ్వరరావు
రామమోహన్	-	కిష్టయ్య
పోతరాజు	-	సూరన్న
వేణుమాధవ్	-	కృష్ణసింగ్
విశ్వనాథం	-	శ్రీరాములు
గణపతి	-	కోళ్ళ సత్యం
వెంకటప్పయ్య	-	రాఘవులు
లక్ష్మి	-	జానకి
రాధ	-	ఛాయా సెల్వరాజ్
తెర్లి అప్పారావు	-	కోటీశ్వరరావు

అజీత్ సింగ్ & నేతి

మొదలైనవారు

పదండి ముందుకు!

—: కథాసారం :—

ముప్ఫయి సంవత్సరాల క్రిందట, భారతదేశం బానిసత్వంలో మ్రగ్గిపోతున్న రోజులవి. గాంధీజీ నాయకత్వాన దేశమంతా శాసనోల్లంఘనోద్యమం మిన్నుముట్టిన రోజులు. స్వాతంత్రసాధనమే ఏకైకలక్ష్యంగా, కులమతభేదాలు పాటించక, ప్రజలందరూ పోరాటంలో బారులుతీరిన రోజులు. ఆనాటి రాజకీయ, సాంఘిక పరిస్థితులు కుటుంబాల్లో వ్యక్తుల మీదా, పరస్పర సంబంధాలమీద ఎటువంటి ప్రభావాన్ని ప్రసరింపజేశాయో - నిరూపించడమే ఈ చిత్రంలోని కథా వస్తువు.

శాంతమ్మ పేరుకుతగ్గట్టు - శాంతస్వభావురాలు. గాంధీజీ ప్రబోధించిన సత్యాహింసలు, జీవితంలో తు. చ. తప్పకుండా ఆచరించే ఉత్తమురాలు. అందుకే ఆమె పెంపకంలో కన్నకొడుకు సత్యదేవ్, పెంచుకున్న పసివాడు అర్జున్ - ఒకే మూసలో కాకలుతీరిన దేశభక్తులుగా తయారైనారు. ఇరవై ఏళ్ళనాడు రైలుప్రమాదంలో భర్తకుదూరమై - శాంతమ్మ ఆనాటినుంచీ ప్రవాసజీవితం గడుపుతోంది.

ఆరోజు ఊళ్ళో మైదానంలో ఉప్పుసత్యాగ్రహ మహాసభ జరుగుతోంది. వేలాదిజనులు పాల్గొన్నారు. ఆమహాసంరంభాన్ని చూసిన పసివాడు అర్జున్ ఉద్రేకితుడై, జండా స్తంభంమీది కెగబాకి, ఇంగ్లీషువాళ్ళ జండా చించివేసి, దానిస్థానంలో మూడురంగుల జాతీయపతాకం ఎగరవేశాడు. జనమంతా "వందేమాతరం" నినాదాలతో దిక్కులు ప్రతిధ్వనింపజేశారు. ఈ దృశ్యాన్ని చూసిన పోలీస్ సూపర్నెంటు శంకరరావుకి కోపంవచ్చింది, ఒక పోలీసుజవాను విసిరిన లాఠీదెబ్బతగిలి, కుర్రవాడు నెత్తురుకారుతూ క్రిందపడిపోయాడు'

తర్వాత, డి. యస్. పి. శంకర్రావు - శాంతమ్మను పిలిపించి - కుర్రవాడి సత్ప్రవర్తనకు పూచీ ఇవ్వమని కోరాడు. ఆమె నిరాకరించింది. ఆ నిమిషంలో - ఒకరినొకరు గుర్తుపట్టారు. ఇరవై ఏళ్ళనాడు విడిపోయిన అన్నాచెల్లెళ్ళు - ఇంతకాలనికి మళ్ళీ తారసపడ్డారు. అయినా డి. యస్. పి. చలించలేదు; "ఉద్యోగధర్మంలో అయినవాళ్ళు లేరు - అక్కచెల్లెళ్ళు లేరు" అని కఠినంగా ఆమెను వెళ్ళగొట్టాడు.

మాజిస్ట్రేటుకోర్టులో కుర్రవాని కేసు విచారణ చేసి తప్పేనని ఒప్పుకోవలసిందిగా మాజిస్ట్రేటు ఎంతచెప్పినా కుర్రవాడు చలించలేదు. "జండాకోసం జైలుకెళ్ళమని గాంధీతాత చెప్పాడు - నేనూ జైలుకెళ్తాను" అన్నాడు. జనమంతా హర్షధ్వానాలు చేశారు. మాజిస్ట్రేటుకి కోపంవచ్చింది; కుర్రవాడికి జైలుశిక్ష వేశాడు.

ఈ సంఘటన అంతా పేపర్లో చదివిన డి. యస్. పి. కూతురు సరళకు - లోలోపల సానుభూతికలిగింది. కుఱ్ఱవాడి తల్లిని పరామర్శించడానికి - వాళ్ళఇంటికి వెళ్ళింది. మాటల్లో శాంతమ్మ తనమేనత్తేననీ, సత్యదేవ్ తనకు బావ అవుతాడనీ తెలిసి, పొంగిపోయింది.

ఇక్కడ సత్యదేవ్, అతని అనుచరులూ - జైల్లో అర్జున్‌కి బాగాజబ్బు చేసిందనీ, పరిస్థితి ఆందోళనకరంగా ఉందనీ తెలిసి బాధపడ్డారు. కుఱ్ఱవాడి విడుదలకోసం - చట్టసమ్మతంగా ఆందోళన సాగించారు. కాని వారికోరికలను అధికారులు పెడచెవిన పెట్టడంతో - ఉద్యమ మంతా విఫలమైపోయింది.

శాంతి, అహింసల స్వారస్యాన్ని గుర్తించలేని అధికారులకు కనువిప్పు కలిగించాలంటే - దెబ్బకు దెబ్బ తీయడమే మార్గమని సత్యదేవ్ - నిశ్చయించుకున్నాడు మారువేషాలతో జైల్లో ప్రవేశించి, కుఱ్ఱవాణ్ణి తప్పించాలని ప్రయత్నించి, విఫలుడైనాడు. “పగతీర్చుకోవడం పశువుల లక్షణమనీ - ఎదుటివాళ్ళని హింసించి, ఏది సాధించినా, దానికి విలువలే” ని - శాంతమ్మ కొడుకుని వారించింది. ఉద్రేకంతో ఊగిపోతున్న సత్యదేవ్ తల్లిమాటకూడా తోసివేసి - డి. యస్. పి ని [illegible]తానని రివాల్వరు తీసుకు బయలుదేరాడు.

అక్కడ డి యస్. పి. ఇంట్లో సత్యదేవ్‌కు సరళ తటస్థ “తొందరపాటువల్ల ప్రయోజనం లేదనీ, ఎలాగైనా కార్యం సాధించడమే ముఖ్య”మనీ ఆమె అతనికి నచ్చచెప్పి, వెంటపెట్టుకుని జైలుదగ్గరకు తీసికెళ్ళింది. అప్పటికే కుఱ్ఱవాణ్ణి పోలీసులు ఆవూరినుంచి బదిలీచేసి తీసుకుపోయారని తెలిసి - ఇద్దరూ హతాశులైనారు. అర్ధరాత్రిపూట పరాయివాడితో బయటకు వెళ్ళినందుకు ఉగ్రుడై, డి. యస్. పి. కూతుర్ని కొట్టాడు పోలీసులు శాంతమ్మ ఇంటిమీదపడి ఇల్లంతా ధ్వంసంచేసి, ఆమెను హింసించారు.

అక్కడికి రెండువందల మైళ్ళ దూరంలోనున్న రాజానగరంలో గవర్నమెంటు ఆస్పత్రిలో అర్జున్‌ని ఉంచారనే వార్త సత్యదేవ్‌కి తెలిసింది. వెంటనే తన అనుచరుడు వినాయక్‌తో కలసి ఆవూరు బయలుదేరాడు. అక్కడ ధర్మారావు అనే పెద్దమనిషి వారికి తటస్థపడ్డాడు. మాటల సందర్భంలో ఆయనే తన కన్నతండ్రి అని తెలుసుకున్నాడు. అక్కడొక్క క్షణంకూడా ఉండడం ఇష్టంలేక - బయటకు నడచాడు.

మారువేషంలో ఆస్పత్రిలో ప్రవేశించి - కుఱ్ఱవాణ్ణి తప్పించి తీసుకుని పారిపోతుండగా, కాపలా పోలీసుల కంటబడ్డాడు. పారిపోతున్న సత్యదేవ్‌మీద - పోలీసులు తుపాకులు కాల్చారు; అతనికి దెబ్బ తగిలింది. అలాగే పోలీసులకు పట్టుబడకుండా - కుఱ్ఱవాడితోసహా తప్పించుకుపోయాడు.

సత్యదేవ్ ఏమైపోయాడోనని వెతుకుతూ బయలుదేరిన ధర్మారావుకు - ఊరిబయట స్పృహతప్పి పడిపోయిన సత్యదేవ్, కుఱ్ఱవాడు అర్జున్ కనిపించారు. ధర్మారావు వారిద్దర్నీ

ఇంటికి తీసుకొచ్చాడు - పోలీసుల కంట బడకుండా కాపాడాడు. కాని ధర్మారావు రెండోసంబంధం కొడుకు - సురేష్ - ఈ రహస్యమంతా కనిపెట్టాడు. డాక్టర్ చికిత్స చేయిస్తానని నమ్మించి, మోసగించి - అందర్నీ తన కారులో శ్రీరాంపురం తీసుకువెళ్ళాడు.

అక్కడ డి. యస్. పి. ఇంటిబయట కారుఆపి- డాక్టర్ని తీసుకొస్తానని లోనకు వెళ్ళాడు. ఇదంతా కనిపెడుతున్న సరళ కారుదగ్గరకు వచ్చి - సత్యదేవ్‌ని చూసింది. వెంటనే ఆ కారు అక్కడనుంచి తనే నడుపుకుంటూ - తన మేనత్త ఇంటికి తీసుకెళ్ళింది. అక్కడ ధర్మారావుని, అర్జున్‌నీ దింపివేసి, తనుమాత్రం సత్యదేవ్ గాయానికి ఆపరేషన్ చేయించడంకోసం వేరేచోటికి తీసుకెళ్ళింది.

ధర్మారావు ఇంట్లోకివెళ్ళి - కుర్రవాణ్ణి ఎవరికీ కనబడకుండా దాచిపెట్టాడు. పెరట్లోనుంచి వచ్చిన శాంతమ్మ ధర్మారావుని చూసింది... ఇరవైఏళ్ల స్మృతులు లీలగా ఇద్దరిలోనూ వెలిగాయి ... ఇంతలోనే పోలీసులు వచ్చి ధర్మారావును అరెస్టుచేసి తీసుకుపోయారు.

సత్యదేవ్ క్రమంగా కోలుకున్నాడు. అతనికోసం, అనుచరులకోసం పోలీసులు ఊరంతా గాలిస్తున్నారు. ఎక్కడ దాక్కున్నా, పట్టుపడకుండా తప్పించుకోవడం అసంభవం. ఆ పరిస్థితుల్లో డి. యస్. పి. ఇంట్లోనే దాక్కోవడం సురక్షితమని నిర్ణయించుకున్నారు. కుర్రవాడితో సహా - అందరూ మకాం అక్కడికి మార్చారు.

డి. యస్. పి. శంకర్రావుమీద పై అధికారి తనిఖీకి వచ్చాడు. ఇంతకాలంగా నేరస్తుల్ని పట్టుకోలేకపోవడానికి డి. యస్. పి. అసమర్థతా, బంధుప్రీతి కారణమని నిందించాడు. నలభై ఎనిమిది గంటలలోగా నేరస్తుల్ని పట్టుకోకపోతే డిస్మిస్ చేస్తానని ప్రకటించాడు. శంకర్రావు ఖిన్నుడైనాడు.

ఇక్కడ డి. యస్. పి. ఇంట్లో - శంకర్రావు భార్య పార్వతి - కూతుర్ని పలకరిద్దామని గదిలోకి వచ్చింది. సరళ నిద్రపోతోంది అవతలగదిలో ఉన్న సత్యదేవ్, అర్జున్ ఆమె కంటబడ్డారు. పార్వతి ఆశ్చర్యపోయింది - దగ్గరకెళ్ళి కుర్రవాణ్ణి చూసింది ... అంతే ... మెడమీద పెద్ద పుట్టుమచ్చ! ఏడేళ్లనాడు తప్పిపోయిన తన కొడుకు - ఈ కుర్రవాడేనని గుర్తుపట్టింది! ఆనందోద్రేకంలో తన్నుతానే మరిచిపోయింది!

ఈ గొడవంతా విన్న డి. యస్. పి. శంకర్రావు ఎదురుగా రివాల్వర్‌తో ప్రత్యక్షమైనాడు! ఇన్నాళ్ళుగా తప్పించుకు తిరుగుతున్న నేరస్తులు - తన ఇంట్లోనే తారసపడ్డారు! వాళ్లు నేరస్తులు కాదని, ఆ కుర్రవాడు తమ బిడ్డేనని - పార్వతి ఎంతచెప్పినా వినిపించుకోలేదు! కన్నబిడ్డనే కాల్చి చంపడానికి సిద్ధమైనాడు!!

తరువాత కథ - తెరమీద చూడండి!

★ పాటలు ★

రచన : శ్రీ శ్రీ పాట 1

పాడినవారు : ఘంటసాల, మాధవపెద్ది, కోమల & పార్టీ

మార్చింగ్ సాంగ్

పదండి ముందుకు పదండి తోసుకు
కదం తొక్కుతూ కదలండీ -
స్వరాజ్యమే మన జన్మహక్కనీ
సమస్త జగతికి చాటండీ !

భారతవీర ప్రజలారా ! భారతవీర ప్రజలారా !

స్వరాజ్యవాదీ ధరించు ఖాదీ - పరాయి సరుకులు మనకేలా
రాటమున వడకేవారే, పోరాటములోన వడకరులే ॥పదండి॥

అహింసయే మన ఆయుధమూ - సత్యాగ్రహమే సాధనమూ
త్రివర్ణసుందర పతాకము - భారత దాస్య విమోచనము
ప్రేమా శాంతి ధర్మం నిండిన - రామరాజ్యమే
ఆశయమూ ॥పదండి॥

కల్లు మానండోయ్ బాబయ్యా,
కళ్లుతెరవండోయ్ బాబయ్యా !
కాపురాలను గూల్చు రాకాసిరా - కల్లు కష్టాలు కొనితెచ్చురా
మంచితనమే చంపి - మమతల అణగించి -
మనల పశువులచేయు మహామారిరా ॥పదండి॥

తరతరాల దురన్యాయాలకు గురియై బలియై
దారి కనరానివారీ దరిద్రనారాయణులూ హరిజనులూ
సాటిమనిషిని దూరంచేసే జనులు మోక్షం కనలేరనుము
సమాజమంతా సమానమైతే నాడే జాతికి నవజీవనము
॥పదండి॥

ఈ భూమి మా భూమిరా - ఇదే బంగారు మాగాణిరా
పన్నులెన్నో వేసి - పంట సిరులను దోచి
మా తల్లినేలకే మమ్ము దూరముచేయు
దుష్టపరిపాలనకు స్వస్తి యీనాడే
పన్నుల నిరాకరణ ప్రారంభమాయే... ॥పదండి॥

పాట 2

రచన : నారాయణరెడ్డి పాడినవారు : జానకి

మణిమాల నృత్యం

సాకి॥ ఇన్నాళ్ళులేని వేగిరపాటు
యిపుడేలరా - ఏలిన దొరా
పన్నిట పావాలు కడిగేనురా
పల్లవి॥ మనసిప్పు [illegible] కొనవూపు వీడబోక
చమరింపు సైపలేని చినదానరా

కనుపాప మేడలోన నిను దాచుకొన్నదాన
వగకాడ నీకే నావయసమ్ము కొన్నదాన
నీతోడు లేనివాడు నిదురే రాదురా
పాన్పుపై మల్లెలన్నీ పల్లేరులాయెరా ॥మని॥
కలలోన నిన్ను చూచి అలవేలె పైకిలేచి
కౌగింట చేరగానే కరిగిపోయావురా
యీ నంగనాచితనము యిక సాగబోదురా
అందాల వాలుజడతో బంధించివేతురా ॥మని॥

పాట 3

రచన : దాశరథి పాడినవారు : ఘంటసాల,మాధవపెద్ది,
మార్చింగ్ సాంగ్ పార్టీ

మేలుకో సాగిపో - బంధనాలు తెంచుకో
బరువులూ బాధలూ అందరితో పంచుకో
పల్లెనకా, పట్నమనక అందరమూ కలసి
కులమనకా మతమనకా మనం కలసి మెలసి
దేశాన్ని దోచుకునే తెల్లవాణ్ణి తరిమి
జైళ్లలోని వీరులను నేడే విడిపించుకో ॥మేలుకో॥
తెల్లవాతలా పాపపుపనులూ తెలుసుకోండి మీరు

॥తందానతాన తానతందనాన॥
పేదరైతుల గుండెనెత్తురు పీల్చివేసినారు తం॥
అయ్యో, త్యాగమూర్తులా దేశభక్తులా జైళ్ళకంపినారూ తం॥
చిన్నపిల్లలా పిల్లతల్లులా కాల్చి చంపినారు ॥మేలుకో॥
సైసై రైతన్నా లేరా! ఏలా భయం నేడు?
సైసై కూలన్నా రారా! మనదే జయం!
వీరశివాజీ, ఝాన్సీరాణీ దారిన మనమూ పయనిద్దాం
ప్రాణాలైనా బలిపెడదాం, స్వాతంత్ర్యాన్నీ సాధిద్దాం మేలుకో॥
తలయెత్తుకు తిరుగలేని బతుకు లెందుకోయ్
పరదేశపువాడు పెట్టుమెతుకు లెందుకోయ్
భరతజాతి గౌరవాన్ని కాపాడవోయ్
తెలవాడు వెళ్ళువరకు వెంటాడవోయ్ ॥మేలుకో॥

పాట 4

రచన : ఆరుద్ర పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు
కామెడీ సాంగ్

తమాషదేఖో తస్సదియ్యా - కనికట్టు సేస్తాం సూడవయ్య
అరె మంత్రం తంత్రం మాయామత్కం మైమరపిస్తా
రారా భ

చేతిలో లాఠీ మెడలోన పట్టీ - సీమదొరగారి తలమీద టోపీ
ఘమఘమలా వాసనలా - జేబులో హుందిర హత్తరుబుడ్డి
కన్నులుమూసీ తెరిసేలోగా - టోపీలోపడ్డది సూసొక్కత
బుడ్డి ॥త॥
తాళంపెట్టిన దర్వాజా బందు - చుట్టూ గస్తీ పకడుబందు
సీమైనా లోపలకు దూరేదానిక్కి లేదురా సందు
కాపలావాళ్ళ కన్నులుగప్పి-కొన్కిసొక్క కొట్టాడుమస్కా ॥త॥

పాట 5

రచన : ఆత్రేయ　　పాడినవారు : ఘంటసాల, సుశీల

పడవ పాట

మనసు మంచిది వయసు చెడ్డది
రెండు కలసి కళ్ళలోన చేసేను అల్లరీ...
ఏవేవో చెప్పాలని ఎదురుచూస్తది
ఎదటికొచ్చి మూగదై వూరుకుంటదీ ॥మనసు॥
పెద్దవాళ్ళు వున్నారని హద్దుపెడతదీ
వాళ్ళు వద్దంటే కోటలైన దాటిపోతదీ
తెగువచేసినందు కెంత పగలు రేగినా
కన్నీళ్ళలోనె తాను నవ్వుకుంటదీ, నీ ॥మనసు॥
ఆశలన్నీ నీ చుట్టూ అల్లుకుంటది
అవి పూచినపుడె ఇద్దరికీ పొందికంటదీ
వెచ్చనైన ప్రేమ పండు వెన్నెలంటిదీ
అది పండినపుడె బ్రతుకంతా పండగంటదీ, నీ
॥మనసు॥

పాట 6

రచన : ఆరుద్ర　　పాడినవారు : జానకి

భాంగ్రా నృత్యం

మనసిచ్చిన నచ్చిన చినవాడా! మొనగాడా!
పోదాము పదవోయి బెజవాడ ... ...
కృష్ణమ్మ పొంగులు చూడాలి, కోరి వరిగంగస్నానాలు చేయాలి
దుర్గమ్మపాదాలు కొలవాలి, మన దోసిట్లో
దీవెనలు నిండాలి ॥మన॥
నీచేయి నాచేయి కలపాలి, నేను నీలోన లోలోన ఒరగాలి
నరసాల మేనులు పొంగాలి, నందేళ గూటికి
చేరాలి ॥మన॥

రచన : జగ్గయ్య పాట 7

పాడినవారు : మహమ్మద్ రఫీ (బొంబాయి)

నేపథ్య గానం

సాకి॥ లోకం చీకటిలోగిలిచేసి-ఋణానుబంధం తెంచుకొనీ
కాలం రేపిన సుడిగుండంలో కనుమూశావా...అమ్మా

పల్లవి॥ మంచికి కాలం తీరిందా - మనిషికి హృదయం మారిందా
పాపం పెరిగే పగబూని - నీ ప్రాణాలు బలిగా కోరిందా ?
నీతికి రూపం జాతికి దీపం - నీవని నీడన నిలిచామే
స్వేచ్ఛా జీవం సమతాభావం - నీ జాడలలో నేర్చామే
అమ్మా మాటకై అల్లాడే మము -
కన్నీట ముంచి పోయావా ? ॥మంచికి॥

లోహపుగుండెల లోతుల నిండిన - నెత్తుటి దాహం తీర్చావా
అనురాగంతో ఆత్మార్పణతో-వెలుగుల వాకిలి తెరిచావా
ఎడబాపైనా కడదాకా - మా భవితవ్యమౌతా నన్నావా ॥మంచికి॥
నీవు చూపిన వెలుగుబాటనా నిలిచి పోరుతామూ,
గెలిచితీరుతామూ !
దేశమేకమై విశ్వరూపమై దీక్షబూనుతామూ,
తెగువ చూపుతామూ !
పరులపెత్తనం పురిటిగడ్డపై తుడిచిపెట్టుతామూ,
తరిమికొట్టుతామూ !
నవ్యభారతం దివ్యభారతం తెచ్చితీరుతామూ......

జైహింద్ ... జైహింద్ ... జైహింద్ !

శుభం —

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-3 (ఫోన్ : నెం. 1062)

—: సాంకేతికజ్ఞులు :—

అసోసియేట్	... ఆంజనేయశాస్త్రి
సహాయకులు	... సుభిరాజ్, భాస్కర్
ఛాయాగ్రహణం	... జె. సత్యనారాయణ
రెండవ యూనిట్	... జాగీర్దార్
ఆపరేటివ్	... సుఖదేవ్
సహాయకులు	... రామకృష్ణ, లక్ష్మణరావు, మూర్తి, మోహన్
శబ్దగ్రహణం	... కృష్ణంరాజు
సహాయకులు	... గోఖలే, ధర్మన్‌సింగ్, సోమయ్య
కళా దర్శకత్వం	... కృష్ణారావు, కె. యస్. యన్. మూర్తి
నృత్య దర్శకత్వం	... చిన్ని, సంపత్
కూర్పు	... సంజీవి
అసోసియేట్	... కృష్ణారావు
సహాయకుడు	... బాలూ

మేకప్	... పోతరాజు, చౌదరి
సహాయకులు	... నారాయణ, మల్లికార్జునరావు, సుబ్బారావు, రంగరాజు, రాము
దుస్తులు	... గాంధీ, నాగేశ్వరరావు
సహాయకులు	... ఖాదర్, సూర్యారావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు
స్టిల్స్	... వెంకన్న
సహాయకుడు	... రామమోహన్
స్టిల్ పబ్లిసిటీ	... బౌనా
పబ్లిసిటీ	... స్టూడియో టి. వి. ఎస్. శర్మ, అండ్ రేవతి
ప్రొడక్షన్	... సుబ్రహ్మణ్యం
సహాయకులు	... రామూ, వెంకటేశ్వరరావు
ప్రోసెసింగ్	... రాజన్ (సారధి)
రిలీజ్ ప్రింట్స్	విజయా లేబరేటరీస్, మద్రాసు

పాటల రికార్డింగ్ ... కృష్ణయ్యర్ **B.A.,** (విజయా)
వి. శివరాం, **B.A.,B.Sc.,** (విజయా)
రంగసామి (మెజస్టిక్)
మీనూ కార్తిక్ (ఫేమస్ సినీ, బొంబాయి)

రీ రికార్డింగ్ ... వి. శివరాం, **B.A.,B.Sc.,** (విజయా)

ప్లేబాక్ ... ఘంటసాల, మాధవపెద్ది, పిఠాపురం, సుశీల, జానకి, కోమల, సరోజిని, అండ్ మహమ్మద్ రఫీ (బొంబాయి)

పాటలు ... శ్రీశ్రీ, ఆత్రేయ, ఆరుద్ర, నారాయణరెడ్డి, దాశరథి, జగ్గయ్య

కథ ... పి. చంగయ్య, **B.A.,**

సంభాషణలు ... జగ్గయ్య

సంగీతం ... కోదండపాణి

నిర్వహణ ... కృష్ణ

స్టూడియో ... శ్రీ సారథీ స్టూడియోస్, హైదరాబాదు.

విడుదల ... వాణీఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ, సికిందరాబాదు, గుంతకల్లు, బెంగుళూరు.

నిర్మాత:
టి. కృష్ణమూర్తి. B. A., B. L.,

దర్శకత్వం:
వి. మధుసూదనరావు

Gramaphone Records on H. M. V. & COLUMBIA.

ఆంధ్ర: **వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ.**

విశాలాంధ్ర ప్రజాకోటికి

వినమ్రితతో

జాగృతీ చిత్ర

సమర్పించు

నిర్మాత :

టి. కృష్ణమూర్తి, B. A., B. L.,

దర్శకత్వం :

ఐ. మధుసూదనరావు

వాహిని రిలీజ్